క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే సమీక్ష

ఆత్మకూరు : మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి శనివారం సమావేశం నిర్వహించనున్నట్లు ఈఓ శేషగిరి ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ఐనవోలు: 67వ ఎస్‌జీఎఫ్‌ఐ ఆధ్వర్యంలో డిసెంబర్ 14వ తేదీన ఎస్‌డీఎల్‌సీ క్రీడా మైదానంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సాఫ్ట్‌బాల్ అండర్ 17 బాల, బాలికల ఎంపిక క్రీడలను శుక్రవారం నిర్వహించారు. ఈ క్రీడల్లో మండలంలోని ఒంటిమామిడిపల్లి నుంచి 9వ తరగతి చదువుతున్న పొన్నాల మణికంఠ, బిట్కూరి అనూష ప్రతిభ కనబర్చారు. ఈనెల 21, 22 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ పట్టణంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, పీఈటీ తాబేటి నాగరాజు, ఎస్‌ఎంసీ చైర్మన్ పొన్నాల రాజు అభినందించారు.

నేడు త్రీఫేజ్‌కు అంతరాయం

వేలేరు : ధర్మసాగర్ 132 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో సాంకేతిక మరమ్మతులు చేపట్టేందుకు శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు త్రీఫేజ్ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ కుమారస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగిల్ ఫేజ్ విద్యుత్ సరఫరా ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాపన్న వెంటే ఉంటాం



ధర్మసాగర్: ఎమ్మార్పీఎస్ (టీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న నాయకత్వాన్ని బలపరుస్తున్నట్లు సీనియర్ నాయకుడు గంగారపు సుమన్ ప్రకటించారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్(టీఎస్) చేపడుతున్న ఉద్యమంలో ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు మేడి పాపన్న వెంటే నడుస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు పుట్ట నవీన్, చింత తిలక్, తుడుముల నందకిశోర్, వెంకటేశం, రాజు, వెంకటేశం, మాణిక్యం, నరేష్, స్టాలిన్ పాల్గొన్నారు.

33 మందికి వేసెక్టమీ ఆపరేషన్లు



ధర్మసాగర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ యాకుబ్‌పాషా ఆధ్వర్యంలో శుక్రవారం 33 మందికి వేసక్టమీ ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాధికారి గోపీనాథ్, వైద్య సిబ్బంది ఉన్నారు.

గేట్‌వాల్వ్ గుంత పూడ్చివేత



నడికూడ : మండల కేంద్రంలో నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన నల్లా గేటువాల్వ్ గుంతను పంచాయతీ సిబ్బంది పూడ్చివేశారు. గేట్‌వాల్వ్‌కు పైకప్పు నిర్మించకపోవడంతో గుంతగా ఏర్పడి చరుతూ ప్రమాదాలు జరుగుతుండంతో అధికారులు స్పందించారు. ఇసుక నింపి గుంతను పూడ్చివేయగా స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

కుల వ్యవస్థ నిర్మూలనకు ఉద్యమించాలి

కేయూ క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పోరాట స్ఫూర్తితో కుల వ్యవస్థ నిర్మూలనకు విద్యార్థిలోకం ఉద్యమించాలని ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (పీడీఎస్‌ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు పిలుపునిచ్చారు. సామాజిక విప్లవకారుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను స్మరించుకుంటూ కుల వ్యవస్థ రద్దు, ఉచిత విద్య, వైద్యం సాధనకు డిమాండ్ చేస్తూ ఈనెల 6నుంచి (వర్ధంతి) ఈనెలాఖరు వరకు స్ఫూర్తి సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అంబేడ్కర్ స్ఫూర్తి సభను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో హరీష్, నాగేంద్రచారి, లక్ష్మణ్, శివ, శ్వేత, వర్ష, పద్మ, స్నేహలత, రాజేష్, సంపత్, అన్వేష్, ప్రమోద్, అనూష, సురేష్, మహేష్, నరేష్‌తోపాటు ఆ ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'గణిత' పితామహుడికి ఘన నివాళి

- విద్యాసంస్థల్లో రామానుజన్ జయంతి
- చిత్రపటానికి పూలమాల వేసిన ఉపాధ్యాయులు
- ఎగ్జిబిట్లను ప్రదర్శించిన విద్యార్థులు



దామెర : ఎస్ఎస్ఆర్ పాఠశాలలో గణిత సూచికలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

దామెర: మండల కేంద్ర సమీపంలోని ఎస్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ పాఠశాలలో శుక్రవారం గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ 184వ జయంతిని నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నారులు గణిత సూచికలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ నాయినేని సంపత్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంచుకొని జీవితంలో రాణించాలని సూచించారు. ఈ సమావేశంలో కరస్పాండెంట్ కళింగరావు, ప్రిన్సిపాల్ స్నిగ్ధరంజిత్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, గణిత విభాగం ఇన్‌చార్జ్ మొగిలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిస్నీల్యాండ్ పాఠశాలలో..

మండలంలోని ఒగ్లాపూర్ డిస్నీల్యాండ్ పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డి. శోభారాణి మాట్లాడారు. శ్రీనివాస రామానుజన్ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని గణితంలో రాణించి భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. డైరెక్టర్లు రాకేష్‌భాను, దినేష్‌చందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏకశిలా పాఠశాలలో..

మండల కేంద్రం సమీపంలోని ఏకశిలా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసరామాజన్ చిత్రపటానికి పాఠశాల ఉపాధ్యాయులు నివాళులర్పించారు. పాఠశాల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాఫ్ ఇన్‌చార్జ్ నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శాయంపేటలో..

శాయంపేట : మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాసా రామానుజన్ జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత విభాగానికి సంబంధించిన ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. అనంతరం ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. తన మేధాస్సుతో ఎన్నో సిద్ధాంతాలను కనిపెట్టి ఉపయోగపడేలా చేసిన గొప్ప మేధావి రామానుజన్ అని కొనియాడారు. అనంతరం ఎగ్జిబిట్లలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ కవిత, డిప్యూటీ వార్డెన్ నిర్మల, గణిత శాస్త్ర విభాగం ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



ధర్మసాగర్ : విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు

ధర్మసాగర్‌లో..

ధర్మసాగర్: మానవాళి నిరంతర ప్రక్రియకు గణిత శాస్త్రం ఎంతో దోహద పడుతుందని హెచ్‌ఎం ధర్మ ప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలు కిరణ్మయి సమన్వయకర్తగా నిర్వహించగా, విద్యార్థులు గణిత భావాలను వివరిస్తు ప్రదర్శనలు చేశారు. గణిత వర్కింగ్ మోడల్స్ తయారు చేసి వాటి ఉపయోగాలను వివరించారు. గణిత క్విజ్, పజిల్స్‌తో విజ్ఞాన వినోదలతో గడిపారు. హెచ్‌ఎం ధర్మప్రకాష్ మాట్లాడారు. గణితంలో జరుగుతున్న మార్పులు, మానవాళి ప్రగతి కోసం గణితశాస్త్ర ప్రాముఖ్యత గురించి విద్యార్థులు పాఠశాల దశనుంచే అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు సురేష్, కవిత పాల్గొని పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు.



శాయంపేట : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్



పరకాల : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

పరకాలలో..

పరకాల : నిత్యజీవితంలో గణిత శాస్త్రానికి ఉన్న ప్రాముఖ్యతను తెలుపుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగతికి గణిత శాస్త్రం ఎంతో దోహదపడుతుందని పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సంతోష్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

దామెర: మండలంలో వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఊరుగొండకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఆరె వెంకట్‌రెడ్డి తల్లి కమలమ్మ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా నిలుస్తానని అన్నారు. ఆయన వెంట ఎంపీపీ శంకర్, సర్పంచ్ గోగుల సత్యనారాయణరెడ్డి, నాయకులు కేతిపల్లి శ్రీధర్‌రెడ్డి, గండు రాము, జాకిర్‌అలీ, గోగుల వీరారెడ్డి, పుల్యాల రఘుపతిరెడ్డి, పాలెపాక సతీష్, అర్జున్, సుదర్శన్ ఉన్నారు.

ఆత్మకూరు : మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మందపెల్లి కట్టయ్య కొద్దిరోజుల క్రితం మృతి చెందడంతో శుక్రవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కట్టయ్య మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగితెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



ఆత్మకూరు : పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

జీపీ కార్మికులకు దుస్తుల పంపిణీ

కమలాపూర్: క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మండలంలోని ఉప్పల్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు స్వర్గం రవి తన తండ్రి దివంగత స్వర్గం రాజేశ్వర్‌రావు జ్ఞాపకార్థం పంపించిన దుస్తులను స్థానిక సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్‌రావు ఉప్పల్ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న పంచాయతీ కార్మికులందరికీ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మారెపెల్లి నవీన్‌కుమార్, కో ఆప్షన్ సభ్యుడు ఖాజా హసనోద్దీన్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల రాజు, వార్డు సభ్యుడు ఎర్రబెల్లి శ్రీధర్‌రావు, నాయకులు జక్కుల సదయ్య, నాయినేని రవీందర్‌రావు, బందారు సుధాకర్, మొండెద్దుల రాజమౌళి, కొనుపుల రాంచందర్, లక్ష్మణ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



జీపీ కార్మికులకు దుస్తులు అందజేస్తున్న సర్పంచ్

క్రీడాకారులకు ఎంపీడీఓ చేయూత

శాయంపేట : జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులకు ఎంపీడీఓ ఆమంచ కృష్ణమూర్తి చేయూతనిచ్చారు. ప్రయాణ ఖర్చుల కోసం ఒక్కో క్రీడాకారుడికి రూ. 2000 చొప్పున సాయం అందించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సాయిశృతి మహారాష్ట్రలోని పూణేలో జరుగనున్న జాతీయ స్థాయి రగ్బీ క్రీడకు ఎంపికకాగా, 9వ తరగతి చదువుతున్న లహరి ఈనెల 25 నుంచి 29 వరకు బీహార్‌లో జరుగనున్న జాతీయ స్థాయి ఫుట్‌బాల్ క్రీడలకు ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా క్రీడాకారుల ప్రయాణ ఖర్చుల నిమిత్తం తనవంతుగా సాయం అందించినట్లు తెలిపారు. ఇద్దరు క్రీడాకారులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబర్చి రాణించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. విద్యార్థులను ప్రోత్సహించిన పీఈటీ కరితను, హెచ్‌ఎం శ్రీలతను ఎంపీడీఓ కృష్ణమూర్తి అభినందించారు.



ఎంపీడీఓ శ్రీనివాస్‌కు బాధ్యతలు అప్పగిస్తున్న ఆమంచ కృష్ణమూర్తి

ఎంపీడీఓ బదిలీ

మండలంలో ఎంపీడీఓగా సేవలందించిన ఆమంచ కృష్ణమూర్తి బదిలీ అయ్యారు. హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్ పంచాయతీరాజ్ మరియు గ్రామీణ ఉపాధి కమిషనర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. శుక్రవారం ఆత్మకూరు ఎంపీడీఓ శ్రీనివాస్‌కు బాధ్యతలు అప్పగించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు

నడికూడ: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్-2 శుక్రవారం ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. అంగన్‌వాడీ టీచర్ సంపూర్ణ ఆధ్వర్యంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

కమలాపూర్: క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నుంచి సరఫరా అయిన దుస్తులను శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో స్థానిక తహసీల్దార్ మాధవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 220 మంది క్రైస్తవులకు గిఫ్ట్ ప్యాకెట్లు (క్రిస్మస్ దుస్తులు) అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పాస్టర్లు ఏసుదాసు, ఆనంద్, పాలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కమలాపూర్ : దుస్తులు అందజేస్తున్న తహసీల్దార్

ఆలయంలో సామూహిక కుంకుమార్చన

ఐనవోలు: మండలంలోని కక్కిరాలపల్లి శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి సామూహిక కుంకుమార్చనను అర్చకుడు జయకృష్ణ ఆచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైష్ణవులకు పవిత్రమైన ధనుర్మాసంలో కుంకుమార్చన ఫలితం అధికంగా ఉంటుందన్నారు. అనంతరం రవి ఆచార్యులు మాట్లాడుతూ.. శనివారం ఉదయం ఆలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని గరుడ వాహనంపై కూర్చున్న స్వామి వారిని ఉత్తరద్వారగుండా భక్తులు దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల భక్తులు విశేషంగా ఆలయానికి రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

బీజేపీని ప్రజలు తరిమి కొడతారు



నిరసన తెలుపుతున్న సీపీఐ, సీపీఎం నాయకులు



ఖిలా వరంగల్: ధర్నా చేస్తున్న నాయకులు

హన్మకొండ: రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని దేశ ప్రజలు తరిమి కొడతారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన విపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి, భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, నాయకులు పాల్గొన్నారు.

పార్లమెంట్ సభ్యులపై నిషేధం ఎత్తివేయాలి

ఖిలా వరంగల్: పార్లమెంట్ సభ్యులపై విధించిన నిషేధాన్ని తక్షణమే ఎత్తివేయాలని, పార్లమెంట్‌పై జరిగిన ఘటన మీద సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, సహాయ కార్యదర్శి షేక్‌బాషుమియా, న్యూడెమోక్రసీ నేత బండి కోటేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. వామపక్షాల పార్టీల పిలుపు మేరకు వరంగల్ అండర్ బ్రిడ్జి బస్టాప్ జంక్షన్‌లో వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం శివనగర్ తమ్మెర భవనంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలను మోదీ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచి వేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ, ఏఐఎస్‌ఎఫ్, పీవైఎల్ నాయకులు పాల్గొన్నారు.



హన్మకొండ: రోడ్డుపై బైఠాయించిన నాయకులు

ఎంపీల సస్పెన్షన్‌పై కాంగ్రెస్ నిరసన

హన్మకొండ: పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీ ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ హనుమకొండలోని అశోక జంక్షన్‌లో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రాస్తారోకో చేశారు. ప్రజాస్వామ్యంపై మోదీ సర్కార్ దాడి చేయడం అమానుషమంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్, పోతుల శ్రీమాన్, విజయశ్రీరజాలీ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ బొమ్మతి విక్రమ్, నాయకులు రజాలీ, రాజు, రమేష్, రహమున్నీసాబేగం, సంపత్, మేరీ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

వరంగల్ క్రైం: హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనదారులు ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు సెకండ్ క్లాస్ కోర్టులో జరగనున్న లోక్ అదాలత్‌కు హాజరు కావాలని హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వారు ఆధార్‌కార్డుతో పాటు వాహనాల కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్‌తో, మైనర్ డ్రైవింగ్‌లో పట్టుబడిన వారు పుట్టిన తేదీ ధ్రువపత్రం, ఎస్‌ఎస్‌సీ సర్టిఫికెట్‌తో హాజరుకావాలని కోరారు.

రామన్నపేట: డ్రంకెడ్ డ్రైవ్‌లో, మైనర్ డ్రైవింగ్ కేసులో సీజ్ అయిన వాహనాలను ఈనెల 26నుంచి 30వ తేదీ వరకు హనుమకొండ సెకండ్ క్లాస్ కోర్టులో నిర్వహించనున్న లోక్ అదాలత్‌కు హాజరై కేసులను తొలగించుకోవాలని వరంగల్ ట్రాఫిక్ సీఐ వెంకన్న తెలిపారు. ఆధార్ కార్డు జిరాక్స్, వెహికల్ ధ్రువీకరణ పత్రాలు తెచ్చుకోవాలని చెప్పారు. మైనర్ డ్రైవింగ్ కేసులు ఉన్న వారు బర్త్ సర్టిఫికెట్, టెన్త్ మెమో తీసుకొని రావాలని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కేయూలో ఇద్దరికి డాక్టరేట్



వాల్య

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని ఎకనామిక్స్ విభాగం పరిశోధకుడు లూనావత్ వాల్యకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఎకనామిక్ ఇనిక్వాలిటీ అండ్ పావర్టీ అమాంగ్ ట్రైబ్స్ - ఏ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి లూనావత్ వాల్యకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. ఎకనామిక్స్ విభాగం ప్రొఫెసర్ సురేష్‌లాల్ పర్యవేక్షణలో లూనావత్ వాల్య తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

ప్రదీప్‌శ్రావణ్ గజ్జెలకు డాక్టరేట్



ప్రదీప్‌శ్రావణ్

కేయూలోని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం పరిశోధకుడు ప్రదీప్‌శ్రావణ్ గజ్జెలకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ది ఇంపాక్ట్ ఆఫ్ గ్రామజ్యోతి స్కీమ్ ఆన్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ గ్రామ పంచాయతీస్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి ప్రదీప్‌శ్రావణ్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు మల్లారెడ్డి తెలిపారు. ఆ విభాగం ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు పర్యవేక్షణలో ప్రదీప్‌శ్రావణ్ తన పీహెచ్‌డీ పూర్తిచేశారు

నేడు పంబారట్టు, శివాలయ ద్వార ప్రతిష్ఠాపన

- హాజరు కానున్న ఎమ్మెల్యే రేవూరి

దామెర: మండల కేంద్రంలో నేడు పంబారట్టు, శివాలయ ద్వార ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు అయ్యప్ప సేవాసమితి సభ్యులు శుక్రవారం తెలిపారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి ఉదయం 7.15 గంటలకు అయ్యప్పస్వామికి అష్టాభిషేకం నిర్వహించిన అనంతరం స్వామివారి శోభయాత్ర ప్రారంభమవుతుందని వెల్లడించారు. చివరకు గ్రామంలోని గిద్దెచెరువుకు చేరుకొన్న అనంతరం జలక్రీడ(పంబారట్టు) అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం 10.46 గంటలకు శివాలయం పునర్నిమానంలో భాగంగా ఆలయ ప్రధానద్వార దర్వాజ ప్రతిష్ఠాపన ఉంటుందని తెలిపారు. అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమం నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి హాజరు కానున్నట్లు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, మాలధారులు తరలిరావాలని కోరారు.

రైతులకు అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న విశ్వవిద్యాలయ విద్యార్థులు

ఐనవోలు: కృషి విజ్ఞాన కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామంలోని రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమంలో భాగంగా మల్లారెడ్డి విశ్వవిద్యాలయ విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. కాగా గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం అనే కార్యక్రమాన్ని నిర్వహించగా.. గ్రామ నక్ష, వనరుల పటం, సమస్యల చెట్టు, కాలక్రమ పటం వంటి పలాను నేలపైన చిత్రించి రైతులకు అవగాహన కల్పించారు. గ్రామంలో వనరుల కొరత, నీటి సమస్య, మురుగు నీరు, వ్యవసాయ కూలీల కొరత వంటి సమస్యలు ఉన్నాయని వివరించగా, సమస్యలన్నింటినీ రైతులందరు కలిసి అధిగమించాలని సూచించారు. కేవీకే శాస్త్రవేత్తలు . రైతు కమిటీ అధ్యక్షుడు రాజిరెడ్డి పాల్గొన్నారు.

మహిళలను వేధిస్తే చర్యలు

కాజీపేట: మహిళలతో పాటు బాలికల పట్ల అమానుషంగా ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షించడానికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయని కేసు వర్కర్ వినీల అన్నారు. కాజీపేట పట్టణంలో మహిళా సంఘాల సభ్యులకు సఖి వన్ స్టాప్ కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విడిపోయే ఆలోచనల్లో ఉన్న భార్యభర్తలకు కౌన్సెలింగ్, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, తదితర సమస్యలకు సఖి సెంటర్‌లో ఉచిత సేవలు లభిస్తాయని చెప్పారు. బాధిత మహిళలు, బాలికలు 181 లేదా 0870 2452112 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కరుణ, ఏపీఎం రాజ్‌కుమార్, సీఓ శ్రీనివాస్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఆశయ సాధనకు కష్టపడి చదవాలి



చిన్నారులతో అడిషన్ కలెక్టర్ రాధిక

హన్మకొండ / కాజీపేట అర్బన్: ఆశయ సాధనకు కష్టపడి చదవాలని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికగుప్త సూచించారు. సుబేదారిలోని బాలికల బాలసదన్‌లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని చెప్పారు. కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ అధికారి మధురిమ, సీడబ్ల్యూసీ సభ్యుడు పరికి సుధాకర్, రాజేంద్రప్రసాద్, డీసీపీఓ సంతోష్‌కుమార్, పీఓలు ప్రవీణ్‌కుమార్, మౌనిక, కళ్యాణి, రజిత, మాధవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.